# బ్రతుకు తెలిసిన వాడు

రచన : శ్రీ బి. వి. పట్నాయక్

నేను కాలేజి చదుతూవున్న రోజులవి. సరిగ్గా ఉదయం తొమ్మిదైయింది. నేను చదువుతున్న కాలేజికి సుమారు 10 కి.మీ. దూరంలో మా వూరుంది. ఆ రోజు సంతరోజు అందులో ప్రయివేట్ బస్సు అది. నిండానిండి పోయి ఊపిర్లు కూడ ఆడడం లేదు ఆ బస్సు నేనెక్కకపోతే నాకు కాలేజి టైమైపోతుంది సరే అని బస్సు ఎక్కాను. ఇంతమంది మనుషులతో నిండివున్న బస్సులో డ్రైవర్ ప్రక్క సీటు మాత్రం ఖాళీగా వుంది ఆసీటు ఖాళీగా వుండడం చూసి నేను ముందుకెరికాను కాని ఆసీటుపై 'రిజర్వుడు' అని వ్రాసుంది. ఆ సీటు ఎవరైనా సెక్రటరీలకు గాని పరిమితం, అందుకు నా నిర్ణయం మార్చుకున్న. నా ప్రక్కన ఊపిరి లేనట్టుగా వున్నాడు ఒక వ్యక్తి. బహుసా అతడు నిరుద్యోగి అవ్వవచ్చునని నా అనుమానం. అప్పుడే షేవింగ్ చేసుకుండేటట్టుంది ముఖము మిళమిళ మెరుస్తుంది. ఆ సూటు బూటు చూస్తే ఎక్కడో అద్దెకు తెచ్చి తొడుక్కునేటట్టుంది. పాపం! తలనొప్పేమో కళ్ళద్దాలు కూడ వున్నాయి. ఆ కళ్ళద్దాలతో అతని చూస్తే ఓ పెద్దమనిషిలా వున్నాడు. పాపం!! ఇంటర్వ్యూకి వెల్తున్నాడు గావాల చేతిలో సర్టిఫికేట్స్‌తో పైలుంది. బ్రేక్‌ఫాస్ట్ లేదోమో చాల నీరసంగా వున్నాడు నా ప్రక్క నిల్చోడానికి కూడ శక్తి లేదు. ఎలాగో మనుషులందర్ని తోసుకొని రిజర్వుడు సీటు దగ్గర కొచ్చాడు. ఆ రిజర్వుడు సీటు ఒక్క సెక్రటరీలకని తెలుసుగాని నిల్చోడానికి శక్తి లేక ఆ సీటులో కూర్చున్నాడు.

అతనికి మెరుపులాంటి ఆలోచన వచ్చినట్టుంది. అందుకు అతడి ముఖము కలకలలాడుతు వుంది. వెంటనే నోరు కంభీరముగా పెట్టి ఏ డ్రైవర్ కండక్టర్ పడి? అని అడిగాడు. అతడిమాటల్లో గంభీరము, కూర్చుండే సీటు చూసేటికి డ్రైవర్‌కి మరి నోట మాట రాలేదు.

(సశేషం)

(స్వీకారం)

## 1982 తెలుగు సినిమా డైరీ

శ్రీ అయ్యప్ప పబ్లికేషన్స్ పేరుతో సుప్రసిద్ధ రచయిత శ్రీ టి. ఆర్. శ్రీనివాసన్ గారు వెలువరించిన 1982 తెలుగు సినిమాడైరి అందుకున్నాము.

ఇదివరలో ఎందరో ప్రతి సంవత్సరం తెలుగు సినిమాడైరీని ప్రచురించారు. కాని శ్రీ శ్రీనివాసన్ గారు ప్రచురించిన ఈ సినిమా డైరి అంతటికన్నా హైలైట్. సినిమా గురించి పూర్తి వివరములు తెలుసుకోవాలనే ఆసక్తిగల వారికి ఈ సినిమాడైరి చాలా వుపయోగ పడుతుంది. ప్రతి వెల రూ. 4-00.

ప్రాప్తిస్థానం : శ్రీ టి. ఆర్. శ్రీనివాసన్ అయ్యప్ప పబ్లికేషన్స్, 18, నాదముని వీధి, త్యాగరాయనగర్, మదరాసు-600 017.

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిస్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.